## 14-వ ఆంధ్రాయుర్వేద పరిషత్సమావేశము- 7-వ ఓషధీ ప్రస్థానము.

ఉదయగిరిలో ఫిబ్రవరి 24, 25, 26

పై పరిషత్సమావేశము ఫిబ్రవరి 24, 25, 26 తేదులలో నెల్లూరుజిల్లా ఉదయగిరిలో మిడిల్‌స్కూల్ భవనమున ఆయుర్వేదభూషణ, ధన్వంతరికల్ప, పండిత శ్రీమాన్ యేటూరు శ్రీనివాసాచార్యులవారి అధ్యక్షతన జరుగును.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ దొడ్ల వెంకట్రామిరెడ్డిగారు. సభాప్రారంభకులు జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ బొణకా గోవిందురెడ్డిగారు.

సభ 24 తేది ఉదయం 8 గంటలనుండి 26 తేదివరకు జరుగును. శ్రీ పుదూగుండ్ల నరసింహశాస్త్రి, కేసరి గురుమూర్తిశాస్త్రి, వి. టి. వి. రామానుజస్వామి, శ్రీ పరితిపాటిభయంకర కృష్ణమాచార్యులు, కందుకూరు వెంకటసుబ్బారావు, పొన్నాడ వెంకటాద్రి అయ్యవారప్పగార్లును యింకను పలువురు పెద్దలుపన్యసింతురు.

ప్రయాణ సదుపాయములు:—కావలినుండిగాని, నెల్లూరునుండిగాని బస్సులలో ప్రయాణముచేయవలెను. కావలిలో డాక్టరు మంచికలపాటి రామయ్యగారికిని, నెల్లూరులో డాక్టర్ యేటూరు శ్రీనివాసాచార్యులవారికిని ముందుగా తెలిపినయెడల బస్సులలో ప్రయాణసౌకర్యము లేర్పరచబడును.

జిల్లాబోర్డు పాలనక్రిందనుండు డాక్టర్లందరు పరిషత్తుమీద ఈ పరిషత్తుకు హాజరగుటకు ప్రెసిడెంటుగారు అనుమతించిరి.

— ప్రచురణశాఖ.

## రైతు లోకం

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘకార్యవర్గం 4 తేదిన ఏలూరులో సమావేశమై ఉత్తరవిశాఖజిల్లా కిసాన్‌కాంగ్రెస్ వారి కరువురిపోర్టు అంగీకరించినమీదట కిసాన్‌కాంగ్రెస్ క్షామనివారణనిధికి విరివిగా విరాళములొసంగమని కోరుచూ తీర్మానించారు. క్షామనివారణకు ప్రభుత్వం చేయవలసిన అవసర కార్యక్రమాన్నిగూడ సూచించారు.

బియ్యంమీద పన్ను వేయుతలంపును వదులుకోవాలని కేంద్రప్రభుత్వాన్ని కోరినమీదట, ధాన్యముకు గాదెవద్ద 100 పా. బస్తా (సంచిలేకుండా) 12 రూ. కనీసధరగా గ్యారంటీ యివ్వాలని మద్రాస్ ప్రభుత్వాన్ని కోరారు.

వెంకటగిరి జమీన్‌రైతుల స్థితిగతులను గురించి శ్రీ రావిపాటి మహానందగారు కమిటీకినివేదించారు. యిర్రిగేషన్‌చట్టం వెంటనే అమలుజరపాలని, పుల్లరి రేటు పెంచరాదనికోరారు. చిలుకపుడుల బాధ, జమీందారీఉద్యోగుల దౌర్జన్యములపైగూడ తీర్మానించారు.

ఇస్త్రీలలో రేషన్లలో అరవవంతు గోధుమలు తీసుకోవాలని నిర్బంధించుట, విదేశీగోధుమలను ప్రియమైనధరకు దిగుమతిచేసినందున గోధుమలకు సబ్సిడీ యిచ్చి బియ్యంకన్నా చవుకగావిక్రయించుట ధాన్యం ఉత్పత్తిదార్లపై ధ్వజమెత్తుటయేనని తలంచుచూ, గోధుమలు ఇస్త్రీలలో పేదజనం వినియోగించలేరని తెలంగాపేదజనాలకు చవుకగా ఆహారపదార్థాలందించే తలంపువుంటే గోధుమలకోసం ఇచ్చేసబ్సిడీ బియ్యముకేయివ్వాలని కోరిరి.

గోధుమ వరిపంటలకు ఇట్టిపోటీపెట్టుట యుద్ధానంతర ప్రపంచంలో ప్రపంచమార్కెట్ల పోటీకి భారతరైతాంగమును బలియొనంగుటకు మార్గమగునని తలంచుచు ప్రభుత్వచర్యను ఖండించారు.

## మద్రాస్ రాష్ట్రమంతటా పాల కంట్రోలు.

రాష్ట్రమంతటా మార్చి 1 తేది నుండి పాల కంట్రోలు అమలు జరుపబడునని గవర్నర్ ప్రకటన.

## నెల్లూరు డి. ము. కోర్టులో

స్మాలు 1944 సం. నె 697 రు.

కలవలపూడి గురవ్వదేవర — వాది.

యర్రా చినస్వామిశెట్టి పాకీర దామనెల్లూరు మూల్లూరుపేట తా॥ — ప్రతివాది.

యీ నెంబరు వాదితో ప్రతివాది చేయుచుండిన దావాదేవి జాబిని రాబట్టుకొనుటకు వాది దావాదాఖల్ చేసినందున ప్రతివాదికి నోటీసుకుగాను 22-2-45దికి వాయిదాచేసినారుగనుక ఆరోజు పగలు 11 ఘంటలకు ప్రతివాది హాజరై తనకుగల ఆక్షేపణలను కోర్టులో తెల్పుకోవలసినదిగా కోరడమైనది.

కె. రా మా రా వు.
వాదిప్లీడరు.

## రాళ్లమర్చిన చేతిగడియారాలు




సరియైనగంట. గట్టిమేషిన్, చాలకాలం మనేది, అందమైనరకం. 15 సం॥గ్యారంటీ. క్రోమియంకేసు రు.15½ మేలురి రు 16¾ లు. లేడీసైజు రు.21. మేలురి రు. 23. 14 క్యా. రోల్డుగోల్డు ప్లేటురి రు. 21/-. మేలురి 23/- రెక్టాంగులరు క్రోమియం 8రాళ్లు రు.27. మేలురి రు29. రోల్డుగోల్డు 8 రాళ్లది. రు 33/- పెద్దక్లాను రు. 39. పోస్టేజి 10 అణాలు. ప్రతిఅర్డరుకు 1 పౌంటెన్‌పేనా. ఒక మనిపర్సుఒకసబ్బు ఉచితము. కేటలాగు స్టాకయిపోయింది. Order in English.

Jubilee Watch Co
P. B. 12213. :: Calcutta.

## దుర్గలకోటా పశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులోయుంచి సీలువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీ సీల్డ కవరునహా పంపుటకు రు. 2-0-0.
సంవత్సరఫలితం తెలంవారికి 3-0-0.

—మెస్మరిస్టు
పిల్లాప్రగడ రామారావు, తెనాలి.

నాణ్యమునకు —
నవ నాగరికతకు —
నమ్మకానికి - వస్త్రాలయం
: భా ర తీ మా ర్టు :
ఎస్ప్లనేడ్ ట్రంకురోడ్డు
మదరాస్ : : నె ల్లూ రు

## కుష్ఠు, బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటిచికిత్స. క్యాటలాగు ఉచితము. ఆ ఏ. రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.
శ్రీ
దివా కర స్టో ర్స్
ట్రంకురోడ్డు. : : నెల్లూరు.

### జమీన్‌రైతు చందా:

| | |
|---|---|
| సంవత్సరానికి | 5—0—0 |
| అర్థ సంవత్సరానికి | 2—12—0 |
| విడి ప్రతి | 0—1—6 |




## నెల్లూరు వినాయకసినిమాలో

గుంటూరు .... .... రాధాకృష్ణటాకీస్
బెజవాడ .... .... మారుతిసినిమా

ప్రారంభము. శనివారం **10—2—45**

భారత పితామహుడు భీష్ముని రసమయ గాధ-

ప్రజలు తన్మయులై ఆనందించుచున్న చిత్రము

: తారాగణం :
★ గౌరీనాథశాస్త్రి ★ కృష్ణవేణి
★ సి. యస్. ఆర్. ★ లక్ష్మీరాజ్యం
★ వెల్లంకి ★ పి. వి. సుబ్బారావు
★ పారుపల్లి సోదరులు.

బెజవాడ శ్రీనివాసఫిలిమ్సు విడుదల

*Distributors for Andhra, Orissa & Bengal:*
CHAMRIA TALKIE DISTRIBUTORS
Madras — Bezwada — Secundarabad — Guntakal

త్వరలో! మిగతా ప్రధానకేంద్రములందు

Printer, Publisher & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S. I.)